ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 24 ఏప్రిల్, 2024 | పేజీలు : 06

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** త్వరలో విడుదల కాబోయే తెలంగాణ రాష్ట్ర ఇంటర్, ఎస్సెస్సీ ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఎవరూ మానసిక ఒత్తిడికి గురి కావద్దు అని ఎన్ సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమ శ్రీ,సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహస్తిత్ ఒక ప్రకటనలో కోరారు. పరీక్షలలో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వచ్చాయని, నిరాశా నిస్పృహలకు లోనయ్యి ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు తావు ఇవ్వవద్దని సూచించారు. మానసిక ఆందోళనలు తలెత్తితే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416ని సంప్రదించి కౌన్సిలింగ్ పొందాలని లేదా దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులలోని వైద్యులను సంప్రదించాలని వారు సూచించారు.




# నేడు కాంగ్రెస్ జనజాతర సభ... లక్షకు పైగా జన సమీకరణ

### హాజరు కానున్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హన్మకొండ సమీపంలోని మడికొండలో బుధవారం నిర్వహిస్తున్న జన జాతర సభకు భారీగా తరలిరావాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్జి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరారు.మంగళవారం సీఎం పాల్గొననున్న సభా స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన జాతర సభకు వరంగల్ పార్లమెంటు పరిధిలో 7 శాసనసభా నియోజకవర్గాల నుంచి లక్షకు పైగా జన సమీకరణ చేస్తున్నామన్నారు. సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ పీసీసీ చీఫ్, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేష్, సీతక్క, ఏఐసీసీ, టీపీసీసీ ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సభకు పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కేంద్ర




ప్రభుత్వం తెలంగాణకు విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బీజేపీ పాలనలో భారతదేశంలోని ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. బీజేపీ పాలనలో భారతదేశంలోని దళితులు, ముస్లిం, క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పేద వారి మాన, ధన, ప్రాణాలపై ఏ మేరకు ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కుల, మతాల మధ్య చిచ్చు రేపి రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్న బీజేపీని ఓడించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే లక్ష్యంతో అధికార కాంగ్రెస్‌లోకి మారినట్లు తెలిపారు. అహంకారపూరిత మాటతోనే పాతాళానికి పోయిన వ్యక్తి ఎవరో ప్రజలకు తెలుసన్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్యకర్తల సమష్టి కృషి, ప్రజల ఆశీర్వాదంతో రెండు లక్షల పైచిలుకు మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందొద్దని తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని తెలియజేస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఉన్నతాధికారులకు తెలిపారు. మంగళవారం సాయంత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై హైదరాబాద్ నుండి రాష్ట్ర సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్, సివిల్ సప్లై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల డైరక్టర్లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు సజావుగా, ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు అన్ని వసతులు కల్పించి 5397 మంది రైతుల వద్ద నుండి 30,055 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి రైస్‌మిల్స్‌కు తరలిస్తున్నామన్నారు. 1705 మంది రైతులకు రూ.18.44 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.రైతులకు ఎటువంటి అవాంతరాలు లేకుండా సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర అధికారులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా మార్కెటింగ్, పౌరసరఫరాలు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని రోజారాణి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, మార్కెటింగ్ అధికారి నరేంద్ర, వ్యవసాయశాఖ అధికారి వినోద్ కుమార్, పాల్గొన్నారు.

### ఇంటి పన్నులు ముందు చెల్లించిన వారికి 5శాతం రాయితి

ఇంటి పన్నులు ముందు చెల్లించే వారికి ప్రభుత్వం 5శాతం రాయితీ ప్రకటించినందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర పింకేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మున్సిపల్ కార్యాలయాన్ని, నర్సరీని సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు ఇంటి పన్నుల సేకరణను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరీని సందర్శించి పరిశీలించారు. నిర్వహణ తీరును మెరుగుపర్చాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎడ్ల గురవారెడ్డి భ వన్‌లో 138వ మే డేను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మ ణ్ పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేటలో మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో ఎనిమిది గంటలు పనిదినాన్ని అమలు చేయాలని కదం తొక్కిన కార్మికులను పెట్టుబడిదారులు వారి గుండాలు, పోలీసులు జరిపిన కాల్పుల్లో ఎందరో కార్మికులు అమరులైనరన్నారు. అమరవీరులు రక్తంతో తడిసిన ఎగురవేసిన జెండానే ఎర్ర జెండా అన్నారు. వారి స్ఫూర్తితో కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న నలబైనాలుగు కార్మిక చట్టాలతో ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను కేంద్ర సమూలంగా రద్దు చేసి పెట్టుబడిదారులు అనుకూలంగా నాలుగు కోడ్‌లను తెచ్చి మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని హరించిందన్నారు.పనిగంటలను పారిశ్రామిక వేత్తల నిర్ణయానికి వదిలేసి కార్మిక వర్గాన్ని వారి శ్రమను దోచుకుంటుందన్నారు. అన్ని రకాల కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉపాధి హామీ కార్మికులకు రెండువందల రోజుల పనిదినాలను కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు ఐక్యంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసి జిల్లాపాధ్యక్షులు పిట్ల మల్లేశం,సహాయకార్యదర్శి కర్నాల చంద్రం, బెక్కంటి సంపత్, కోశాధికారి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం



**ప్రజాపక్షం/గీసుకొండ:** బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలుస్తున్న కాంగ్రెస్‌ని కేంద్రంలో అధికారంలోకి తీసుకొచ్చే దిశగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ అన్నారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గీసుకొండ మండలంలోని 16వ డివిజన్ కాంగ్రెస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు దుపాకి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం ప్రొఫెసర్ దయాకర్ పాల్గొని మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే వరంగల్ సభను విజయవంతం చేయాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలన్నారు. పార్లమెంటులో ఒక సభ్యుడు ఏబీసీడీ వర్గీకరణ కోసం అడిగిన ప్రశ్నకు నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ సాధ్యం కాదని వెల్లడించడం జరిగిందని గుర్తుచేశారు. రాజకీయాల కోసమే ఎస్సీ వర్గీకరణ పేరుతో ఓట్లను దండుకోవాలని చూస్తున్న బీజేపీకి ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేద్దామన్నారు. ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో అధిక శాతం పోలింగ్ పాల్గొని బీజేపీని తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో రాజకీయంగా బొంద పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడిశెట్టి రాజయ్య, మహ్మద్ జాని, మసూద్, వల్లెం సుధాకర్, జన్ను రాజు, దాసారపు సారయ్య, కొమ్ముల బిక్షపతి, బిర్రు బాబురావు, దుపాకి సామ్యేల్, బిర్రు ప్రసాద్, శ్యామ్, కృష్ణంరాజు, సింగారపు రాజేష్, మొట్ట శ్రీను, రవీందర్, అంకేశ్వరపు అనిల్, చారి, పోలెబోయిన రాజు, భరత్, బైకాని శివ దినేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/టేకుమట్లః** మండలంలోని బిఆర్ఎస్ నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొటగిరి సతీష గౌడ్ అధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గర్మిళ్లపెల్లి గ్రామానికి చెందిన ఒళ్లాల వీరస్వామి,సైదం రాజేశం,కొట్టే రాజయ్య,అచ్చె రాంబాబు,తెలికుంట్ల శ్రీధర్,దొంతుల రామేష్ తో పాటు 10 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కాండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మండల ప్రధానకార్యదర్శి దాసారపు సదానందం,డీసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్,ఎంపిటిసి ఎనుగు తిరుమల లచ్చిరెడ్డి,పుప్పాల రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ఇంటర్మీడియట్ 2024 ఫలితాల విడుదల సందర్భంగా పరీక్షలు రాసిన విద్యార్థిని, విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని ఫలితాలు మన ప్రతిభకు కొలమానకే తప్పా జీవితాలకు కాదని ములుగు జిల్లా



డిఎంహెచ్‌పి సైకాలజిస్ట్ పోరిక కిరణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఇంటర్మీడియట్ 2024 ఫలితాలు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కులు జీవితం కాదని నమ్మకం ఆత్మవిశ్వాసం, పట్టుదల ఉంటే కోల్పోయిన మార్కుల కంటే అధిక మార్కులు మనం సాధించుకోవచ్చని క్షణికావేశంతో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తమ ఇష్టాలకు అనుకూలంగా నిర్ణయించుకోవాలని లక్ష్యాలకు ఆధారంగా తర్వాత గ్రూపులను ఎన్నుకోవాలని తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దడం మానాలని తెలిపారు.

## వేసవి సెలవులలో పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండల కేంద్రంలో గల చల్వాయి మోడల్ స్కూల్‌లో ఈ సంవత్సరం చివరి వర్కింగ్ డేగా సమావేశం ఏర్పాటు చేయడంతో మోడల్ స్కూల్ చైర్మన్ తెల్ల హరిత హాజరై సమావేశం ఉద్దేశించి మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు చెరువులలో కుంటలలో బావులలో వాగు దగ్గర స్నానాలకు ఈతలకు వెళ్ళకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలు కూడా తల్లిదండ్రులు చెప్పిన విధంగా విని ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలని చెప్పి అలాగే ఎవరికి తోచిన విధంగా వారు వివిధ కోచింగ్ సెంటర్‌లోకి వెళ్ళి కోచింగ్ తీసుకోవడం లాంటివి చేయాలని పిల్లలకు వారి తరుపున తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**ప్రజాపక్షం/గజ్వేల్:** శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. శ్రీ రామ చంద్రుడు, శ్రీ సీతాదేవి, శ్రీ హనుమంతుడి భారీ విగ్రహాలను పట్టణ పురవీధుల్లో ఊరేగించగా, జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ హోరెత్తింది. కాగా మహిళలు మంగళహారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. రామ భక్తులు, యువత పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా తరలిరాగా, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య శోభాయాత్ర వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరేష్ బాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు రావికంటి చంద్రశేఖర్ గుప్త, ఐవీఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ గుప్త, శ్రీ కొండపోచమ్మ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ గుప్త, కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, బిజెపి, బజరంగ్ దళ్ నాయకులు ఉప్పల మధుసూదన్ గుప్త, సందీప్ కుమార్, యువజన సంఘాల అధ్యక్షులు దేశబోయిని నర్సింలు తదితరులు పాల్గొనగా, మొదటగా వేద పండితులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గ్రామీణ విద్యావ్యవస్థ పటిష్టానికి సర్కార్ చర్యలు



**ప్రజాపక్షం/గజ్వేల్:** గ్రామీణ విద్య పటిష్టానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వర్గల్ మండల పరిధిలోని చౌదర్ పల్లి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుండగా, ఖాళీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఉపాధ్యాయులకు వివిధ విభాగాలలో శిక్షణ ఇస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులే చక్కటి ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డిని ఆయన ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పేరేమో నమస్కారం...చేసేవి సంస్కారం లేని పనులు




**ప్రజాపక్షం/నెక్కొండః** పేరు నమస్కారం అంటూ పెట్టుకొని సంస్కారం లేని పనులు చేసిన ఒక వైద్యుడి నిర్వాకం నెక్కొండ మండలంలో వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలో వెంకటేశ్వర స్మారక వైద్యశాల పేరున హాస్పటల్ నిర్వహిస్తున్న డాక్టర్ జి నమస్కారం అనే వైద్యుడు నిబంధనలను తుంగలో తొసి అబార్షన్ చేశాడు. అది వికటించడంతో అతనిపై మానుకోట జిల్లా గూడూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ యుమునా ఫిర్యాదు మేరకు అతన్ని నెక్కొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే మానుకోట జిల్లా గూడూరు గ్రామానికి చెందిన చిక్కుల రవళి భర్త రాజేష్‌లకు ఇద్దరు అమ్మాయిలు ప్రస్తుతం రవళి గర్భవతి దీనితో కొడుకు కావాలని కోరికతో కొడుకా? కుతురా? అని పరీక్షించుకోవడం కోసం ఈ నెల 17న మండల కేంద్రంలోని డాక్టర్ ప్రార్థనను సంప్రదించారు. నమస్కారం నిబంధనలు తోసి రవళికి అబార్షన్ చేశారు. ఈ క్రమంలో అబార్షన్ విఫలమవడంతో రవళికి విపరీతమైన రక్తస్రావం రావడంతో వెంటనే హన్మకొండలోని శ్రీలత హాస్పటల్‌కు తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న గూడూరు పిహెచ్‌సి డాక్టర్ యమునా అక్కడికి వెళ్లి పూర్తి సమాచారం తీసుకొని నెక్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగిన ఎస్ఐ మహేందర్ డాక్టర్ నమస్కారాన్ని పార్థులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

**డాక్టర్ నమస్కారం, పార్థుల వైద్యశాలలను సీజ్ చేసిన వైద్యాధికారులు**

నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేసిన పార్థు, అబార్షన్ చేసిన నమస్కారం, ఇరువురు నిర్వహిస్తున్న వైద్యశాలను మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్, ఎంఓ సుమన్, సూపర్‌వైజర్లు యాకస్వామి, వరమ్మ మోరీ, సంజీవ్, ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో రెండు వైద్యశాఖలను సీజ్ చేశారు.

## టిజిసెట్‌లోకృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/కమలాపూర్ః** కమలాపూర్ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లోని నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు కనుకుంట్ల తపస్వి, పబ్బు మనుశ్రీ, పోతిరెడ్డి తేజశ్రీ, శ్రావ్య, లక్ష్మి, శ్రీజ, అన్విత, గౌతం కృష్ణ, హర్ష, శివ చరణ్, రిత్విక్ అనే విద్యార్థులు తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్‌లో సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చల్లూరి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి బోకేలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించేందుకు ఆధ్యాత్మిక బృందం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

## కంఠమహేశ్వర ప్రతిష్టలో పాల్గొన్న ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండల కేంద్రంలోని కంఠమహేశ్వర ప్రతిష్టలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు తీగల వీరస్వామి, రంగు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మేర్గు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు గోనె సంపత్, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, కర్మీల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండురోజుల జైలుశిక్ష



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** ఈనెల 22వ తేదీన మండలంలోని కుందారం క్రాస్‌రోడ్డు వద్ద ఎస్ఐ చింత రాజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తుండగా కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఆదునూరి మహేష్ మద్యం సేవించి కారు నడుపుతుండగా అతనికి పోలీసులు డ్రంక్ అండ్ టెస్ట్ చేయగా మద్యం సేవించాడని నిర్ధారణకు రాగా ఆ వ్యక్తిని కోర్టు కానిస్టేబుల్ నరేష్ కోర్టులో హాజరుపరుచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్‌రామ్ నర్సయ్య ఆ వ్యక్తికి 2 రోజుల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

## భూ కబ్జా కేసులో కొంతమందిని అరెస్టు చేసిన పోలీసులు



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి:** భూపాలపల్లి మండలం కొంపల్లి శివారు కేటీకే 8 ఇంక్లైన్ రోడ్ లో ఉన్న బీసీ కాలనీ కి సంబంధించిన విషయం లో సర్వే నెంబర్ 186/1లో జరిగిన భూకబ్జా కేసులో 1)కొత్త హరిబాబు,2) కొత్త దశరథం,3) కట్ల పూర్ణచందర్ మరికొందరిపై కేసు నమోదు చేసి కట్ల పూర్ణచందర్ ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్న పోలీసులు వివరించారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** సమాజంలోని తోటి పౌరులు ఆపదలో ఉంటే వారిని ఆదుకోవాలని తొర్రూరు జెడ్పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని జమస్తాన్ పురం గ్రామానికి చెందిన చిన పాక మహేందర్ ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధం కావడంతో విషయం తెలుసుకున్న తొర్రూరు జెడ్పిటీసీ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్ళి పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని పంపిణి చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహేందర్ ఇల్లు పూర్తిగా దగ్ధం అయిందని, దీంతో పూర్తిగా నష్టపోయాడని, మహేందర్‌ను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

## దుర్గమ్మ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కేసముద్రం:** కేసముద్రం మండలం లోని వెంకటగిరి గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు తండా లో దుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిస్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కాంగ్రెస్ కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, బోడ విక్కి,గ్రామ పార్టీ అధ్యక్షులు మర్రి వెంకట్ రావు, మంగ యాక్యయ, విక్రమ్ రావు, మోహన్ రెడ్డి, దుండి మధుకర్, వెంకట్ రెడ్డి,శ్రీను, పాల్గొన్నారు.

# కనిపించని పార్లమెంట్ ఎన్నికల హడావిడి ..!

**ప్రజాపక్షం/చెన్నారావుపేటః** రాష్ట్రంలో పార్లమెంటరీ ఎన్నికల నగరా మోగిన వరంగల్ జిల్లా చెన్నారావుపేట లో మాత్రం ఎన్నికల హడావుడి కనిపించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు . మహబూబాద్ పార్లమెంటు స్థానానికి ప్రదాన పార్టీలైన బిఆర్ఎస్ పార్టీ నుండి మాలోతు కవిత ,కాంగ్రేస్ పార్టీ నుండి పోరిక బాలారంనాయక్ ,బిజెపి పార్టీనుండి అజ్మీర సీతారాంనాయక్‌లు ఇద్దరు మాజీలు ,సిట్టింగ్ ఎంపి అభ్యర్థులు పోటిపడుతున్నారు . కాంగ్రేస్ పార్టీ నాయకులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటి పథకాలు తీసుకువచ్చి పరిపాలన సాగిస్తుందనే ధీమాతో ఉంటే దేశంలో నరేంధ్రమోడి హవా కోనసాగుతుంది మాకు ఏలాంటి ఇబ్బంది లేదని బిజెపి నాయకులు చెబుతుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం ఏవరు గేలిస్తే ఏముందిలే అన్నట్టుగా మండలంలో వ్యవహరిస్తున్నారు . గత అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నారావుపేట మండలంలో 30 గ్రామ పంచాయితిలలో 31 వేల 273 ఓట్లు ఉండగా నాటి బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డిపై దొంతి మాధవరెడ్డి 4988 ఓట్ల మెజార్టీ సాధించారు . అదే స్పూర్తితో కాంగ్రేస్ నాయకులు ఉన్నట్లు ప్రచారం సాగుతుండటంతో అందుకు విరుద్ధంగా ఓటర్లు మాత్రం కాంగ్రేస్ పార్టీకి ఓట్లు ఏలా వేయ్యాలో అర్థం కావడం లేదని విమర్శలు వస్తున్నాయి . పోటి చేసే ఎంపి అభ్యర్థులు వచ్చినప్పుడే ఉన్న హడావుడి తర్వాత ఇరు పార్టీల నాయకులు ,కార్యకర్తలు ప్రచారం చేయడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు . మండల ప్రజలు ఎంపి ఓట్లతో ఎటు వైపు ఉంటారో వేచి చూడాలని అంటున్నారు .

## బడుల బలోపేతానికి సహకరించాలి



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** మహిళల భాగస్వామ్యంతోనే సర్కారు బడులు బలోపేతం అవుతాయని అందుకు మహిళలందరూ సహకరించాలని జెడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి ప్రధానోపాధ్యాయుడు వేణు, డిఆర్డిఎ సెర్ప్ సిసి గోలి కొమురయ్య లు అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కాకతీయ, శ్రీ మణికంఠ గ్రామైక్య సంఘాల నెలసరి సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సర్కార్ బడులను బలోపేతం చెయ్యాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలకు గ్రామైక్య సంఘాల ప్రతినిధులనే చైర్పర్సన్లుగా బాధ్యతలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు శిక్షణ నైపుణ్యత గల ఉపాధ్యాయుల చేత నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్య బోధనతోపాటు సాంకేతిక పరిజ్ఞానం అందించుటకు సుమారు 20 లక్షల ఇంట్రాక్టివ్ ప్యానెల్ టీవీ లు 03 కంప్యూటర్ యంత్రాలు పాఠశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సిసి గోలి కొమురయ్య, వివో ప్రతినిధులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్లు కట్ట రజిత, దాడి భవాని, హై స్కూల్ ఉపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు వివో ప్రతినిధులు ఈసీ సభ్యులు వివో ఏ మమత తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ బడిలో గ్రాడ్యుయేషన్



**ప్రజాపక్షం/కేసముద్రం :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పెరెంట్ టీచర్ సమావేశంతో పాటుగా గ్రాడ్యుయేషన్ ఉత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిగ్రీ పట్టా మాదిరిగా వేషధారణ చేసి ప్రగతి పత్రం అందచేసి తల్లిదండ్రుల చేత ప్రతి తరగతిలోనీ మొదటి, రెండవ ర్యాంక్ విద్యార్థులకు, పాఠశాల హాజరు శాతం ఎక్కువగా వున్న విద్యార్థులకు, మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు, డిక్షినరీస్ అందించడం జరిగింది. ఈ కార్క్యమంలో ప్రధానోపాధ్యాయులు కొడిపాక రమేష్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే విద్యార్థులు చేయవలసిన పనులు, చేయకూడని పనులు తల్లిదండ్రులకు వివరించారు. ఉపాద్యాయులు పెరుమాండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏ విద్యార్థి కూడా బయటకు రావద్దని ఎండా కాలంలో జాగర్త గా వుండి వ్యవసాయ బావుల, చెరువుల వద్దకు వెళ్లకుండా చూడాలని కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులకు వివరించారు.

## రైలులో సాధారణ బోగీల సంఖ్యను పెంచాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రతి రైలులో సాధారణ బోగీల సంఖ్యను ఐదుకు పెంచాలని సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ డిమాండ్ చేశారు. సాధారణ సమితి ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రికి కోటి ఉత్తరాలతో గాంధేయ మార్గంలో తెలిపే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి రోజు దేశ వ్యాప్తంగా 30 కోట్ల మంది రైళ్ళ ద్వారా ప్రయాణం చేస్తున్నారని, ఈప్రయాణంలో జనరల్ బోగీలలో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా, అగమ్యగోచరంగా ఉంటున్నదని, సీట్లు తక్కువగా ఉండటం, బోగీలలో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు అవుతున్న సందర్భాలు చాలా జరుగుతున్నాయన్నారు. ఇదే విషయాన్ని దేశంలోని ప్రతి పౌరుడు ఒక సామాజిక బాద్యతగా ప్రధాన మంత్రికి ఉత్తరం ద్వారా సమాచారం తెలియజేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9989310141 నెంబరును సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో అమరేందర్,రాజు, వెంకన్న, సందీప్, రమేష్, శ్రీనివాస్, రామయ్య, సునీల్ నాయక్, పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక మాతా అభిషేకం



**ప్రజాపక్షం/కొల్చారం:** రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆ తల్లి దీవెనలతో అందరు సుఖ శాంతులతో అభివృద్ధి చెందాలంటూ పాల్వంచ విజయ వెంకట్ గౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలని స్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 17వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ విజయ వెంకట్ గౌడ్ దంపతులు చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో 108 కలుషాలతో వేదంపండితులు రాజశేఖర శర్మ, కోలచాల కృష్ణశర్మల మంత్రోత్సాహరణల మధ్య ప్రత్యేక పూజలు చేపట్టారు. అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరిక ల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, సంగమేశ్వర్, ప్రభాకర్, సంజీవ్ రావు, రామాగౌడ్, పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా రుద్రాభిషేకం



**ప్రజాపక్షం/జఫర్గడ్:** జఫర్గడ్ మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ పరమేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట పురస్కరించుకొని రెండవ రోజు ఘనంగా రుద్రాభిషేకాన్ని వేద పండితుల మంత్రోత్సవాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం స్థానిక దేవత మనమంత్ర ఆహ్వానంలో మధ్యాహ్నం దాన్యతివాసం పుష్పదివాస పరదివాసం దయ దివాస పల దివాసం అదివా సాంగ పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మంచాల ఎల్లయ్య, అన్నబోయిన బిక్షపతి, సోమశేఖర్, యాకయ్య, నర్సింగ్, బైరి రవి, సోమేశ్వర్, అంజయ్య, సోమన సయ్య, శ్రవణ్ కుమార్, సంతోష్,రాజకుమార్ పాల్గొన్నారు.

## విద్వేషాలను రెచ్చగొడుతున్న మోదీ




**ప్రజాపక్షం/పాలకుర్తి:** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేశప్రధాని నరేంద్రమోదీ విద్వేషాలను రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టి రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజ అన్నారు. మూడోసారి మోదీ గెలిస్తే ఎన్నికలను రద్దు చేసే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీగా సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని నిర్ణయాక శక్తిగా ఎదుగుతుందన్నారు. పార్టీ పోటీచేయని స్థానాలలో ఇండియా కూటమిని బలపరుస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఇంచార్జి అనంతోజు రజిత, సీనియర్ జిల్లా నాయకుడు జీడి సోమయ్య, పాల్గొన్నారు.

## బిజెపిలో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేశాభివృద్ధి భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపికే సాధ్యమని బావించి జిల్లా బీజేపి అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి సమక్షంలో మండలంలోని శాతాపురం మాజీ సర్పంచ్ వేల్పుల లక్ష్మి దేవరాజ్, తిరుమలగిరి గ్రామానికిచెందిన తొర్రూరు సొసైటీ డైరక్టర్ ఈర్ల రాజు ఆధ్వర్యంలో శాతాపురం, తిరుమలగిరి, ఈరవెన్ను గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు బీజేపిజిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో బీజేపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, మండల మాజీ కార్యదర్శి కదుదుల నిరంజన్‌రెడ్డి, పార్టీలో చేరిన వారిలో సోమాజీ, వెంకట్‌రెడ్డి, ముస్కు మల్లారెడ్డి, బక్క నవీన్, ప్రశాంత్, బూక్య బాలు, పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల శోభయాత్ర




**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మహావీర (హనుమాన్) జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి మాలలు ధరించిన ఆంజనేయస్వామి భక్తులు,గ్రామ ప్రజలు మహావీర జయంతి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ భక్తులు హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటుచేసి వీరాంజనేయస్వామి దేవాలయం నుండి గ్రామంలో శోభాయాత్రను శ్రీరామ నామస్మరణతో, భజనలతో స్వామివారిని ఊరేగించారు. ప్రజలు భక్తి శ్రద్దలతో స్వామివారికి స్వాగతం పలుకుతూ కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు కాసోజు సత్యం, తూడి వెంకటేష్, గట్టగల్ల హర్షవర్ధన్, మహేశ్వరం వెంకటేష్, పిట్టల ప్రభాకర్, రేగు శ్రీను, బొంకూరి రమేష్, గట్టగల్ల శ్రీను, నక్కపెల్లి శంకర్, కర్ణాకర్, పాల్గొన్నారు.

## రాజుపేటలో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రాజుపేటలో శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో రాజుపేటలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నిమ్మగడ్డ ప్రవీణ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభిచారు. అనంతరం అయన మాట్లాడుతూ, శ్రీ లక్ష్మి నరసింహ దత్త సేన సేవ ట్రస్ట్ స్థాపించినిరుపేద విద్యార్థులకు విద్యాపరంగా ఆర్థిక సహకారాన్ని అందించి వారి భవిష్యత్ కు బంగారు బాట వేస్తున్న ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే మంచి మనసు ఉన్నా ఈశ్వర్ చంద్ శర్మ ఎల్లవేళలా ఆయురారోగ్యలతో మన మద్యలోనే ఉంటూ ఇంకా అనేక మంచి కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలను ట్రస్ట్ ద్వారా ఆదుకోవాలని ఆయన ఎప్పుడు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు కర్రీ శ్రీను, మాలికంటి శంకర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నవ వధువు ఆత్మహత్య



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన నిమ్మల కోమలిక (20) నవ వధువు పురుగుల మందు తాగి ఆత్మహత్య వివరాల్లోకి వెళితే నిమ్మల ఏడుకొండలు పద్మ దంపతుల రెండో కుమార్తె కోమలిక (20)ఏటూరునాగారం మండలం రాంనగర్ గ్రామానికి చెందిన నూకల సత్యనారాయణ సమ్మక్క కుమారుడు గోవిందు తో ఈనెల 4 న వివాహం జరిగింది పెళ్లి జరిగిన రోజు నుండి భర్త ప్రవర్తన మంచిగా లేదు వేరే అమ్మాయితో అక్రమ సంబంధం ఉంది అని తెలిసి గొడవలు జరుతున్నాయి ఆదివారం కోమలిక తల్లి గారి ఇంటికి వచ్చింది ఆవిషయం తెలుకొని భర్త సోమవారం భార్య గ్రామం కమలాపురం వచ్చి గొడవ పడి వెళ్ళిపోయాడు నవ వధువు కోమలిక మనస్థాపనికి గురై పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు ఆమెను వరంగల్ ఏంజిఏం తరలించగా పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో మృతి చెందింది.

## కాంగ్రెస్ బిసి సెల్ విస్తృతస్తాయి సమావేశం




**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో మండల బిసి సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా వంగ రవి యాదవ్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ మే లో జరగబోవు పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ బీసీ లంతా ఒక్కటై బాలరాంనాయక్ ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తే బీసీ కులగనన చేస్తానని మాటిచ్చారు కులగనన చేస్తే బీసీలకు మేలు జరుగుతుంది. బీసీలు అందరం చేతి గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్ ను గెలిపియ్యాలని కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో కారోబోతుల నర్సయ్య, పూజారి సురేందర్ బాబు, పెద్ది నర్సింగరావు, కోడెల నరేష్, ఎర్రం గాని సురేష్ ఉజ్వల చారీ పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు మడికొండలో జరుగబోయే వరంగల్ పార్లమెంటు ఎన్నికల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్‌లోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ, ప్యాక్స్ మాజీ ఛైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు మదన్‌గౌడ్, దేవస్థాన ధర్మకర్త ఆరెళ్ల వెంకటస్వామి, పాల్గొన్నారు.

# నాపై ఆరోపణలు సరికాదు: మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** పడిజిటల్ పత్రిక నాపై కొన్ని తప్పుడు వార్తలు ప్రచురించడం జరిగిందని, నేను ఎప్పుడూ కూడా ప్రభుత్వ ఆస్తులను కాపాడటం కోసమే పనిచేయడం జరిగిందని నాపై ఆరోపణలు సరికాదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ప్రవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయాలనే ఉద్దేశ్యంతో ఏనాడూ ప్రవర్తించలేదని తెలిపారు. అందుకు ఉదాహరణ బస్ డిపో పక్కన ఉన్న ఖాళీ ప్రదేశం మురుగు నీటితో కంపు కొడుతూ ఉండే స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులు అక్రమించాలని చూస్తే దానిని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అక్కడ అంత శుభ్రం చేసి మిని స్టేడియం, స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజల అవసరాల కోసం ఏకో పార్కు మోడల్ గా తీర్చిదిద్దడం కొరకు, పట్టణ ప్రగతి,హరిత హారం కార్యక్రమంలో మొక్కలు నాటడం, నేను వాకింగ్ చేయడం వంటి కార్యక్రమాలు చేశామన్నారు. హైకోర్టులో తీర్పు ప్రభుత్వంకు వ్యతిరేకంగా వచ్చింది అని తెలిసిన వెంటనే నేను ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి మళ్ళీ సుప్రీం కోర్టులో కేసు వేయమని చెప్పిన నా సూచన ప్రకారం సుప్రీంకోర్టులో కేసు ఫైల్ చేయడం జరిగిందని తెలిపారు. నాకు లీగల్ విషయాలు తెలియవు కాబట్టి మరీ గతంలో హన్మకొండ శాసన సభ సభ్యుడిగా ఉన్నటువంటి వినోద్ కుమార్ సలహాలు తీసుకుని సుప్రీం కోర్టులో ఉండే గవర్నమెంట్ ప్లీడర్ తో మాట్లాడి ఈ కేసు ప్రభుత్వం ఎలాగైనా గెలవాలి అని,ఇది భూపాలపల్లి కి ఇది ప్రైమ్ ల్యాండ్ అని,ఇది భూపాలపల్లి ప్రజల కొరకు ఉపయో గపడుతుంది అని ఆయన్ను కోరడం జరిగిందన్నారు. మరీ ఈ రోజు మీ అందరి ముందు చెప్తున్న నాకు అందులో ఎటువంటి ప్రమేయం లేదని వివరించారు. నాకు ఉండే సమాచారం మేరకు ఇందులో కొంత మంది వ్యక్తులు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఇందులో పెట్టుబడి పెట్టడం జరిగింది. మరి నేను ఒక్క లక్ష్యంతోటి ఆ యొక్క ఆస్తిని కాపాడాలి,ఆ పార్కును డెవెలప్ చేయాలి అనే పోరాడిన వ్యక్తిని, మరి కోర్టు జడ్జిమెంట్ చదివితే అందులో అధికారుల యొక్క తప్పిదాల వల్లే ఈ కేసు ఓడిపోవడం జరిగిందని వారికి కూడా జరిమానా కోర్టు విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బేతాళ స్వామి జాతర ఉత్సవాలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** బేతాళ స్వామి అంటే భూత ప్రేతాత్మలకు అధిపతి అని పలు కథల్లో విన్నాం వ్యాధులు ప్రబలకుండా బేతాళ్ల స్వామి కపాడుతాడాని భక్తుల నమ్మకం ఇక్కడ భక్తులు ప్రతి కుటుంబంలో బేతయ్య, బేతమ్మ అని వారి సంతానంకు పేర్లు పెట్టుకోవడం భక్తుల నమ్మకం అలాంటి బేతాళ స్వామి ఆలయం ఉండడం చాలా అరుదు ఈ ఆలయం పూర్తిగా రాతి స్తంభాలతో నిర్మించారు. ఈ ఆలయం కు ఎలాంటి తలుపులు ఉండకపోవడం విశేషం ఈ మధ్య కాలంలో దొంగతనాలు జరుగుతుండటంతో ఆలయం చుట్టూ ఇనుప జాలి ఏర్పాటు చేశారు. ఇది పశ్చిమ చాళుక్యుల రాజుల కాలం అనగా 11వ శతాబ్దంలో నిర్మించారని గ్రామ పెద్దలు చెప్తున్నారు. ఇక్కడ ప్రతి సంవత్సరం భారీ పెద్ద జాతర జరుగుతుంది. ఇది మెదక్ జిల్లా లో ఏడుపాయల తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరుంది వేలాదిగా భక్తులు ఈ జాతరకు పక్క మండలాల తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు వారి వారి మొక్కులు చెల్లించుకుంటారు. అల్లాదుర్గంలో బేతాళ్ల స్వామి జాతర ఉత్సవాలు వారం రోజులు జరుగుతాయి.

**జాతర ప్రత్యేకతలు**

24న పోలేరమ్మకు బోనాలు, 25న పోచమ్మకు బోనాలు. 26న దుర్గమ్మకు బోనాలు, 27న బేతాళ స్వామికి బోనాలు గండ్ర జ్యోతులు, 28 నాడు బేతాళ స్వామికి ఎడ్లబండ్లు తిరుగుతాయి. 29న భజనలు, 30న సాంస్కృతిక కార్యక్రమాలు మే 1న లంకాదహనము 2న స్వామివారికి పాసి బండ్లు ప్రదక్షణ జరుగుతాయని ఆలయ చైర్మన్ ఎంపీపీ ఈర్ల అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# పాలకులు నిర్లక్ష్యం చేస్తే కరువు కష్ట కాలమే



**ప్రజాపక్షం/గజ్వేల్:** పాలకులు నిర్లక్ష్యం చేస్తే రైతుకు కరువు, ప్రజలకు కష్టకాలమేనని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. మంగళవారం మజీద్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, ఎంపిపి లతా రమేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ శివ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ప్రత్యేక పూజలు చేసినట్లు స్పష్టం చేశారు. ప్రజలపై గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. పంట రుణమాఫీని ఆగస్టు 15లోగా మాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా? అని ఆయన నిలదీశారు. కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో రైతులు పండించిన వరి ధాన్యం దళారుల పాలవుతున్నట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అధికార బలంతో బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తుండగా, వివిధ రకాలుగా మభ్యపెడుతూ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నట్లు ఎద్దవా చేశారు. ఆయితే బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని, కెసిఆర్ అమలు చేసిన వివిధ పథకాలపై ప్రజలను చైతన్యం చేయాలని వివరించారు.

# స్నేహితుల మధ్య వాగ్వాదం: కత్తితో దాడి చేసి హత్య



**ప్రజాపక్షం/జహీరాబాద్:** సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి కోహిర్ మండల కేంద్రంలో స్నేహితుల మధ్య మాటకు మాట పెరిగి ఆది దాడికి చోటుచేసుకోవడంతో కోహిర్ మండల కేంద్రం, గురుజువడకు గ్రామానికి చెందిన మొహమ్మద్ కైఫ్ (22), మొహమ్మద్ ముస్తాఖిమ్ (24) సంవత్సరాలు కలిసి మేడ్చల్ జిల్లా జగద్గిర్ గుట్ట ప్రాంతానికి చెందిన అన్వర్ అలీ (30) సం రాలు అనే వ్యక్తి తన ఆటోను పైన పేర్లు గల ఇద్దరు యువకులకు కిరాయికి ఇవ్వగా కిరాయి పైసలు ఇవ్వకుండా నానబెట్టడంతో అగ్గిమీద గుగ్గిలం అయిన మొహమ్మద్ అన్వర్ అలీ ఇద్దరు యువకులపై దాడికి ప్రయత్నించగా ఎదురుతిరిగిన కైఫ్, ముస్తాఖిమ్‌లు కోహిర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో కత్తితో దాడి చేయడంతో అన్వర్ అలీ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. హత్య విషయం తెలుసుకున్న కోహిర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక ఏరియా ఆసుపత్రి జహీరాబాద్‌కు తరలించారు. మృతుడు ముస్తాఖిమ్ బాబాయి షేక్ రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోహిర్ పోలీసులు దర్యాప్తును ప్రారంభించి నిందితుల కోసం గలిస్తున్నమని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని, నిందితులను పట్టుకునే పనిలో ఉన్నామని హత్యకు గల మరిన్ని కారణాలు త్వరలో వెల్లడిస్తామని కోహిర్ పోలీసులు తెలిపారు.

## ఈదురు గాలులకు కుప్పకూలిన చెట్టు,తప్పిన పెను ప్రమాదం



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం లోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని ఓద్దుల సరోజన ఇంటి ఆవరణలో ఉన్న చెట్టు ఈదురు గాలులకు కుప్పకూలాయి. సోమవారం రాత్రి భారీ ఎత్తున ఈదురు గాలులు రాగా చెట్లు కూడడంతో ఇంట్లో నుంచి హుటాహుటిన బయటికి వచ్చిన సరోజన కు పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఇంటి పైకప్పు ధ్వంసం అయినట్లు తమను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

## ఎంఎల్ఏ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్ నాయకత్వంలో 50 మంది కార్యకర్తలతో పాటు మాజీ ఉపసర్పంచ్ పొదర్ల అశోక్ యాదవ్ తో కలిసి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కోట గుళ్ళ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కోట గుళ్ళ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కాకతీయుల శిల్ప సంపదని భావితరాలకు అందించాలని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మీనరసింహారావు, పావన రాజ్యలక్ష్మి దంపతులు అన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## వైభవంగా అమ్మవారి పల్లకి సేవ

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో మంగళవారం రాత్రి పౌర్ణమి పురస్కరించుకొని పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. పల్లకి సేవను రంగురంగుల పూలతో అలంకరించారు. అమ్మవారి ఆలయ గర్భగుడి నుండి రాజగోపురం మీదుగా శివాలయం ముందు నుండి పల్లకి సేవ ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపులో అమ్మవారి నామస్మరణ లుచేస్తూ, భక్తులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాతెల్లి బాల గౌడ్, పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శకటోత్సవం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి (జాతర) బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శకటోత్సవం (గుట్ట చుట్టు బండ్లు తిరుగుట) కార్యక్రమాన్ని ఆలయ సిబ్బంది సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా భక్తులు ఎడ్ల బండ్లు,వాహనాలతో గోవింద నామస్మరణాలతో లక్ష్మీ నరసింహ స్వామి గుట్ట చుట్టు తిప్పి అనంతరం స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి



**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో పలు దేవాలయాల్లో మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని సిద్దిపేట రావిచెట్టు రామరాజు హనుమాన్ ఆలయంలో హరీష్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు మంత్రి హరీష్‌రావును సన్మానించారు. ఆలయ అర్చకులు వైద్య కృష్ణమాచార్యులు హరీష్‌రావును ఘనంగా సన్మానించారు. ఆనంతరం హనుమాన్ భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నంగునూర్ మండలం జెపి తండా వీరాంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎంఎల్ఏ హరీష్‌రావు పాల్గొన్నారు. రాంపూర్‌లో సీతా రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నంగునూర్ మండలం గట్ల మల్యాలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి హరీష్‌రావును ఘనంగా స్వాగతం పలికి, సన్మానించారు.

✲ అంక్షాపూర్ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు

నంగునూర్ మండలం రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా భోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు పాలుపంచుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ అమ్మ దయతో ఆందరం ఆరోగ్యంగా ఉండాలన్నారు. బంగారు పంటలు పండాలని, పిల్లల భవిష్యత్ చదువులు వెలుగొందాన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్ప దయతో అందరు సుబీక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ప్రజలు పాడిపంటలతో కళకళలాడాలని ఆకాంక్షింఆచరు.ఈకార్యక్రమంలో సిద్దిపేట, నంగునూరు, చిన్నకోదూరు, నంగునూర్ మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు,మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆదుపులో హత్యా నిందితులు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిద్ధిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో సోమవారం కలకలం రేపిన రాంరెడ్డి చికెన్ సెంటర్ యజమాని బుచ్చిరెడ్డి మహిపాల్‌రెడ్డిని దారుణంగా హత్యా చేసిన నిందితులను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. స్థానిక చికెన్ సెంటర్‌లో పని చేస్తున్న బీహార్‌కు చెందిన కురాబల్, రూబల్ అనే ఇద్దరు నిందితులు డబ్బుల కోసం పథకం ప్రకారం మహిపాల్‌రెడ్డిని హత్య చేసినట్లుగా పోలీసులు భావించారు. ఈ క్రమంలో హత్య అనంతరం నింది౦తులు పరారు కావడంతో క్లూషు టీం ద్వారా ఆదారాలు సేకరించిన పోలీసులు వారి పొన్ నెంబర్లను ట్రాపింగ్ చేసి నిందితులను విశాఖ పట్నం ఎర్‌పోర్టులో అక్కడి పోలీసుల సహకారంతో హంతకులను ఆదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేవరుప్పుల, పాలకుర్తి మండలంలోని గ్రామాలలో అకాలవర్షంతో ధాన్యం తడిచిపోవడంతో ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫోన్ ద్వారా రైతులు కోరడంతో దేవరుప్పుల మండలంలోని దేవరుప్పుల, కామారెడ్డిగూడెం, పాలకుర్తి మండలంలోని విస్నూర్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మంగళవారం సందర్శించారు. ఐకెపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమశాతం, తదితర మౌళిక సదుపాయాల గురించి, సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికపుడు రైస్‌మిల్‌లకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం చేయొద్దని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్వో, డీఏవో, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

## మల్లూరు శ్రీ లక్ష్మీనరసింహుని దర్శించుకున్న కలెక్టర్



**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో తెలంగాణ లో యాదాద్రి తరువాత మరో యాదాద్రి గా పిలువబడుతున్న శ్రీ హేమచల శ్రీలక్ష్మి నరసింహ స్వామిని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి వారి విశిష్టత వివరించి తదనంతరం ఆశ్వీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేషవస్త్రాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ, మండల తహశీల్దార్ బైరి వీరస్వామి, ఏంపిడిఓ కృష్ణప్రసాద్, ఏంపిఓ మమత రెవెన్యూ సిబ్బంది, మల్లూరు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన యువజన నాయకుడు మాడుగుల ప్రవీణ్ నియమితులయ్యారు. మంగళవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ నియామక పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎల్‌సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మానుకొండూరు ఎంఎల్ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్, శ్రీనివాస్, జిల్లా ఎంఎల్‌ఏలు, జిల్లా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయం లో హనుమాన్ యూత్ శ్రీరామ ఆంజనేయ స్వామి భజన మండలి గ్రామ అర్చకులకు రాజేష్ శర్మ సుమన్ శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి చందన అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు అనంతరం గుడి ఆవరణలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి యువజన సంఘాల సభ్యులు హనుమాన్ శోభాయాత్ర ప్రధాన విధుల కుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, కృష్ణ, శివమణి, జగన్, దుర్గయ్య, యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పాపన్నపేటలో



**ప్రజాపక్షం/పాపన్నపేట:** హనుమాన్ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట తో పాటు వివిధ గ్రామాలలో హనుమాన్ జన్మ దినం ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం హనుమాన్ జన్మదిన సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మరికొన్ని గ్రామాలలో యువకులు జెండాలు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాపన్నపేట మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, నాయకులు దోమకొండ కిషన్ రెడ్డి, రాములు పాల్గొన్నారు.

### అల్లాదుర్గంలో

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల కేంద్రం అల్లాదుర్గం, గడి పెద్దాపూర్, ముస్లాపూర్, సిల్వర్ మందాపూర్ చేవెళ్ల, వెంకటరావుపేట్ బహిరం దిబ్బ, రాంపూర్, అప్పాజీపల్లి, రెడ్డిపల్లి తదితర గ్రామాలలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి హనుమాన్ ఆలయాల్లో పురోహితులచే అభిషేకాలు నిర్వహించారు. గ్రామాల్లో యువకులు భజరంగ్దళ్ వారి ఆధ్వర్యంలో పురవీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/సదాశివపేట:** హనుమాన్ జయంతి సందర్భంగా మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి తుమ్మల పల్లి వృథ్వీ రాజ్ ,పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆయన స్నేహితులు అశోక్ గౌడ్, మురళీదర్, లోపలి కోట హనుమాన్ మందిరం ను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోపలి కోట పట్టణ పద్మశాలి అద్యక్షులు మునిపల్లి రామకృష్ణ ఉపాద్యాయులు విజయ్, కుమార్,కోశాధికారి గున్నాల సత్యం నాగరాజ్, గోపాల్, పోల వేంకటేశం వీరి ఆద్వర్యంలో తీర్థప్రసాదాలు కార్యక్రమాలను చేయించి హనుమాన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంట శివయ్య వెంకటరావు శేఖర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మెదక్ డిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** మాజీ సీఎం కేసీఆర్ ఇలాకా గజ్వేల్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి . ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మరి కొందరు బీఆర్ఎస్ నాయకులు కారు పార్టీకి గూడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సీం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన చిట్టి దేవేందర్ రెడ్డి జిల్లా సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు దుద్దెడ మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, కొండపాక మాజీ సర్పంచ్ చిట్టి మాధురి రెడ్డి, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి బుషి పీఏసీఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి, కుకునూర్ పల్లి మాజీ ఉప సర్పంచ్ జనగామ బాలగౌడ్ తదితరులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మైనం పల్లి , హన్మంతరావు, చిలుముల మధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, బోడపట్ల కులం శివ, కందూరు ఐలయ్య, రెడ్డమైన రవి కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అండర్ పాస వద్ద రఘునాథపల్లి పోలీసుల సౌజన్యంతో స్థానిక లక్ష్మి వైన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎస్ఐ దూదిమెట్ల నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్ది మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, ద్యావర యాకయ్య, బీజేపి నాయకులు మర్కాల వెంకట్ రెడ్డి, సాయిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, గర్వంధుల అశోక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అనిల్‌కుమార్ బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** అందోల్ జోగిపేట పట్టణంలో జహీరాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి ,దుకాణాల వద్దకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ ,జైపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంట కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిఆర్‌డిఒ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** పంట కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే పంటలను వ్యవసాయ విస్తరణాధికారులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని హనుమకొండ డిఆర్‌డిఒ నాగ పద్మజ ఆదేశించారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం వంగర, కొత్తకొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంట కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఒ మాట్లాడుతూ వడ్లలో తాలు, మట్టి లేకుండా చేసే యంత్రం ద్వారా వేరు చేసి విక్రయిస్తే రైతులకు నష్టం ఉండదని అన్నారు. గన్నీ సంచులు కొరత లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు అసౌకర్యం కలగకుండా తాగు నీరు వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పివి నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న తరగతి గదుల మరమ్మత్తులు, హ్యాండ్ వాష్ ఏర్పాటును పరిశీలించారు. వంగర గ్రామంలో నర్సరీని సందర్శించి వేసవిలో మొక్కలను సంరక్షించాలని, పెద్ద సంఖ్యలో పండ్ల మొక్కలు పెంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ప్రకాష్, ఎపిఒ కుమారస్వామి, ఎపిఎం దేవానంద్, పంచాయితీ కార్యదర్శులు గుడికందుల మధు, వేణుగోపాల్, ఎఇఒలు, రైతులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయం




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** సనాతన హిందూ ధర్మ పరిరక్షణే తమ సంస్థ ధ్యేయమని ఇంటర్నేషనల్ హిందూ రావణ సేవ వాహిని (ఐహెచార్‌ఎస్‌వి) కో ఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి సుధాకర్ అన్నారు. మంగళవారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత జాతీయ గీతంలో ద్రావిడ భూమి ఆత్మగౌరవం సాంస్కృతిక పుర్జీవనం కోసం ఆవిర్భవించిన తమ సంస్థ లోక కళ్యాణార్థం కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఈనెల 27న సాయంత్రం5:30గంటలకు హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో తమ సంస్థ ఆధ్వర్యంలో రావణ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు కిరణ్‌కుమార్, గుండె రావణ్ మహారాజ్ పాల్గొన్నారు.

## నీలం మధు రోడ్‌షోను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** వెల్దుర్తిలో గురువారం ఉదయం 10గంటలకు నిర్వహించే రోడ్‌షో, సభ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు హాజరు కావడం జరుగుతుందని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలని వెల్దుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఉమ్మడి మండల ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే సునీతారెడ్డికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలు లబ్ది చేకురుతుందని ఆయన అన్నారు. ఆగస్టు15లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆవుసుల మల్లేష్‌చారి, నరేందర్‌రెడి డైరెక్టర్ క్రిష్టగౌడ్, ఆంజనేయులు, శివగౌడ్ పాల్గొన్నారు.

## దళిత డిక్లరేషన్‌ను ప్రకటించిన కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** దళిత డిక్లరేషన్ ను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు దళిత వికాస సమితి కలిపింది. కాంగ్రెస్ పార్టీ దళిత డిక్లేరేషన్ ను ప్రకటించటంల కీలక పాత్ర పోషించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింమ కలిసి అభినందనలు తెలిపింది. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలిపించటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది దళిత వికాస సమితి. రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింమ దళితత వికాస సమితి రాష్ట్ర అద్యక్షులు కిన్నెర సిద్దార్ధ ఆద్వర్యంలో వచ్చిన ప్రతినిధుల బృందం సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ దళిత డిక్లరేషణ్ ను ప్రకటించడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా ను కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్, షేట్కార్, దళిత వికాస సమితి నియోజకవర్గ కమిటీ ఇన్చార్జీ గుడ్డి వెంకనీ, ప్రభాకర్, కమిటీ కార్యదర్శి బందెల లింగం, కర్రోళ్ల శ్యామ్ సంపత్ చిట్టి బొరంచ సాయిలు , గొట్టం సరసయ్య, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల అక్రమాలపై విచారణ... మాయమైన చెక్కుబుక్కు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** రఘునాథపల్లి గ్రామపంచాయతిలో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలపై మంగళవారం ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్ కె కరుణాకర్ విచారణ చేపట్టారు. ఆయనతో పాటుగా ఎంపీడీవో శ్రీనివాస్, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు రఘునాథపల్లి గ్రామ పంచాయితికి చేరుకొని పంచాయితి కార్యదర్శి కవిత నుండి పలు రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు. వివరాల్లోకి వెళితే రఘునాథపల్లిలో 2017 నుండి ఇప్పటి వరకు నిరంతరాయంగా స్వచ్ఛభారత్ మిషన్‌లో మరుగుదొడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే మునుపటి గ్రామ సర్పంచ్‌లు సఫియా బేగం, పోకల శివకుమార్‌ల హయంలో గ్రామంలో పెద్ద ఎత్తున ఈ నిర్మాణాలు చేపట్టారు. ఆ సమయంలో పంచాయితి కార్యదర్శులుగా గంగా భవాని, శ్రీకాంత్‌లు పనిచేశారు. అదే సమయంలో మరుగుదొడ్ల నిర్మాణం చేసుకున్న వారికి బిల్లులు చెల్లించ లేదని గ్రామానికి చెందిన కొందరు ఇటీవల హైధరాబాద్ ప్రగతి భవనలో గల ప్రజాపాలనలో ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయా ? లేదా ? అనే కోణంలో విచారణ చేసేందుకు జిల్లా ఎస్‌బీఎంతో పాటు ఇతర మండల అధికారులు గ్రామ పంచాయితిని సందర్శించి పలువురు లబ్దిదారులను విచారించారు.అయితే బిల్లులు తీసుకున్నట్లుగా రసీదులు ఉన్నాయని, ఆ రసీదులు నకిలీవా ? ఒరిజినల్‌వా ? ధ్రువీకరించాల్సిన అవసరం ఉందని ఎస్‌బీఎం కరుణాకర్ చెప్పారు. దీనిపై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని, చెక్‌బుక్ మాయమైన విషయాన్ని ఉన్నతాధికారులకు నివేధిస్తామని కూడా ఆయన తెలిపారు.

## అత్తను హత్య చేసిన అల్లుడు



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** భార్య కాపురానికి రాకపోవడం లేదనే కోపంతో అత్తను హత్య చేసిన సంఘటన మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో సోమవారం రత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ నవతగౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సుది కంసమ్మ (65)కి ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. చిన్నా కూతురు శోభను మెదక్ మండలంలోని నవాబ్‌పేట గ్రామానికి చెందిన దశరథంకు 13సంవత్సరాల క్రితం వివాహం చేశారు. తరుచుగా వారి ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో శోభ హైదరాబాద్‌లోని తన తమ్ముడి దగ్గర ఉంటుంది. శోభ కాపురానికి రావడం లేదని, వారి ఇద్దరి మధ్య గొడవలు జరుగుడానికి అత్త కంసమ్మ అని కోపంతో తన ఇంట్లో కంసమ్మ తన చెల్లె బాలమణిలు నిద్రిసున్న సమయంలో గొడ్డలితో హతమార్చాడు. సంఘటన స్థలంను తూప్రాన్ సీఐ కృష్ణ, వెల్దుర్తి ఎస్ఐ నవతగౌడ్‌లు పరిశీలించారు. అలాగే క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. మృతురాలి చెల్లె బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల ఎస్ఐ తెలిపారు.

## తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల సమావేశం




**ప్రజాపక్షం/సదాశివపేట:** సదాశివపేట మండలంలోని 73 తల్లిదండ్రుల ఉపాద్యాయుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ విద్యా సంత్సరం విద్యార్థుల ప్రగతిని తెలపడం జరిగింది. వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలను మండల విద్యాధికారి డి. అంజయ్య తెలిపారు. అన్ని పాఠశాలలు ఆన్ లైన్ ప్రగతి పత్రాలు అందించడం జరిగింది. పాఠశాలకు మంగళవారం రోజు ఈ విద్యా సంవత్సరం చివరి రోజు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉంటాయన్నారు. పాఠశాలలు తిరిగి జూన్ 12,2024న ప్రారంభమవుతాయన్నారు. 73 ప్రభుత్వ పాఠశాలో 8270 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేయడం జరిగింది. 30 ప్రైవేట్ పాఠశాలలో 6,990 మంది విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సీఆర్పి రాజేశ్వర్ ,ఉపాద్యాయులు పాల్గొన్నారు.